నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్
సోమవారం 06 అక్టోబర్ 2025 పేజీలు 03




# బెల్లంపల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## - రెండు దశాబ్దాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు.

**బెల్లంపల్లి, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో పూర్వ విద్యార్థులు అపూర్వంగా రెండు దశబ్దాల తర్వాత తాము చదువుకున్నచోటే కలుసుకున్నారు. బెల్లంపల్లి పట్టణం లోని బజార్ ఏరియాహై స్కూల్ లో 2004-05 లో పదవ తరగతి చదువు కున్న విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో అపుర్వాంగా కలుసుకొని పాత జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. 120 మంది విద్యార్థులకు గాను 100మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్బంగా పూర్వ ఉపాధ్యాయులు ఎర్ర సువర్ణ, అబ్దుల్, లతీఫ్, సరోజ లక్ష్మి, శ్రీనివాస్ గౌడ్, శ్రీలత, కుమార్ లు మాట్లాడారు. నాటి విద్యార్థులు కస్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి పలు ఉద్యోగాలలో స్థిర పడటం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సారయ్య వెంకటేష్, కృష్ణ, సుమన, ఆశీస్, కల్పన, సంధ్య, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఘనంగా కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు

**బెల్లంపల్లి, అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్ :**
దివంత మాజీ కేంద్ర మంత్రి (కాకా) గడ్డం వెంకట స్వామి 96 వ జయంతి వేడుకలు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ లు మత్తమారి సూరి బాబు, మునిమాంద స్వరూప రమేష్ ల ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. బెల్లంపల్లి పట్టణం లోని ఏఎంసీ చౌరస్తాలో గల కాక వెంకట స్వామి విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కొరకు, దళితుల అభ్యున్నతికి కేంద్ర మంత్రిగా దివంగత వెంకటస్వామి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన ఆశల సాధనకు కార్యకర్తలు, నాయకులు అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి డికొండ శారద, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుముల శంకర్, మళ్ళారపు చిన రాజం, కంకటి శ్రీనివాస్, ఢీకొండ రాజలింగు, బండి ప్రభాకర్ యాదవ్, మత్త మారి శ్రీనివాస్, దాముఖ వెంకటస్వామీ, జక్కుల శ్రీధర్, గంధం రమేష్, పెద్దసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అటవీ అధికారుల పై దాడి చేసిన కేసులలో ప్రధాన నిందితుడిపై పిడి యాక్ట్ నమోదు

## ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు 11 కేసులలో ప్రధాన పాత్ర

**ఇచ్చోడ అక్టోబర్ 05, సూర్య మేజర్ న్యూస్ :**
బెదిరింపులకు పాల్పడుతూ, రైతుల స్థలాలను కబ్జా చేస్తూ, ప్రభుత్వ అధికారుల విధులను నిర్వర్తించకుండా వారిపై దాడులకు పాల్పడుతూ అక్రమాలకు పాల్పడుతున్న ఇచ్చోడ మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన షేక్ అల్తాఫ్ అనే వ్యక్తి అరెస్టు చేసినట్లు పోలీస్ సి ఐ బండారి రాజు తేలిపారు. ఇచ్చోడ మండలంలోని పలు గ్రామాలలో రైతులను దౌర్జన్యానికి గురి చేస్తూ, అక్రమంగా భూములను రాయించుకుంటూ, అమాయకులను మోసం చేస్తూ, అటవీ అధికారులపై పోలీసు అధికారులపై దాడులకు పాల్పడుతూ ఇప్పటివరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు పదకొండు కేసులు నమోదు చేసినట్లు ఇచ్చోడ సీఐ బండారి రాజు తెలియజేశారు. నిందితుడు షేక్ అల్తాఫ్ ను ఆదివారం పిడి యాక్ట్ కేసులో అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఇతనిపై దౌర్జన్యం కేసులు భూములను అక్రమంగా రాయించుకున్న కేసులు ఫారెస్ట్ అధికారులపై దాడి కేసులు ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు ఇప్పటివరకు 11 నమోదు అయినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టాన్ని చేతిలోకి తీసుకొని ప్రభుత్వ అధికారులపై దాడులు చేసే ఇలా ఉసిగొలిపిన వ్యక్తులు దాడులకి పాల్పడిన వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమయనమైన అని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తప్పు చేసిన వారికి జిల్లా పోలీసు యంత్రాంగం ఇలా పీడీ యాక్ట్ సైతం నమోదు చేయడానికి వెనకాడబోదని తెలిపారు. వ్యవస్థీకృత నేరాలకు



పాల్పడే వారిపై రౌడీయిజం చేసే వారిపై, గంజాయి రవాణా, గంజాయితో వ్యాపారం, మాదకద్రవ్యాల వ్యాపారం మరియు ఆర్థిక నేరస్తులు వైట్ కలర్ నేరస్తులపై జిల్లా పోలీసు యంత్రాంగం నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ అణిచివేయడం జరుగుతుందని తెలిపారు. పంట పొలాలకు విద్యుత్తు పెట్టి ఒక వ్యక్తి మృతికి కారకులు అరెస్టు. ఇచ్చోడ మండలంలోని బావుజీపేట్ గ్రామానికి చెందిన రైతు తన పొలంకు అడవి పందుల బారి నుండి కాపాడడానికి విద్యుత్ వైర్లు అమర్చారు ఈ విద్యుత్ వైర్లకు తగిలి రోడ్డు మాకు గ్రామానికి చెందిన మొండడి శంభు మృతి చెందారు అతని కుమారుడు ఇచ్చిన ప్రియతమేరకు విచారణ జరిపి అక్రమంగా విద్యుత్ అమర్చిన భాజీపేట గ్రామానికి చెందిన శిఖరం పాండు బండారి ఈశ్వర్ అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు సిఐ బండరాజు తెలిపారు ఎవరైనా పంటపొలాలకు అక్రమముగా రైతులు విద్యుత్తు వైర్లను పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వెంటనే విద్యుత్ వైర్లను తొలగించుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

# పల్లె సంస్కృతికి ప్రతీకగా బుల్లాయ్ పూజ

## - సర్పంచ్ అభ్యర్థి దుర్గం ప్రశాంత్

**వాంకిడి, అక్టోబర్ 5 సూర్య మేజర్ న్యూస్ :**
వాంకిడి మండల కేంద్రంలోని కే.బి. నగర్‌లో సర్పంచ్ అభ్యర్థి దుర్గం ప్రశాంత్ ఆధ్వర్యంలో నూతన "బుల్లాయ్" పూజ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా బుల్లాయ్ పూజలో భాగమయ్యారు. ఈ సందర్భంగా దుర్గం ప్రశాంత్ మాట్లాడుతూ బుల్లాయ్ అనేది మన పల్లె సంస్కృతికి ప్రతీక. మట్టిని దేవతగా భావించి పూజించే ఈ సంప్రదాయం మన పూర్వీకుల ఆచారాలకు, ప్రకృతిపట్ల ఉన్న గౌరవానికి నిదర్శనం. ఆధునికత ఎంత పెరిగినా మన మూలాలను మరచిపోకూడదు," అన్నారు. అలాగే ఆయన గ్రామ అభివృద్ధిపట్ల తన కట్టుబాటును వ్యక్తం చేస్తూ, "కే.బి. నగర్‌లో రహదారులు, తాగునీరు, విద్యుత్, పరిశుభ్రత సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం. ప్రజలతో కలిసి అభివృద్ధి సాధించడమే నా లక్ష్యం" అని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్, అన్నారవ్ దీపక్, హరీష్, రాహుల్, ఆనంద్ రావ్, దొంగ్రీ సుభాష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ మహిళలు పల్లె పాటలు పాడుతూ, యువతులు బుల్లాయ్ చుట్టూ సాంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు.

# భారతీయ జనతా పార్టీ

## నిర్మల్ జిల్లా కార్యదర్శిగా కొండేరి రమేష్

**ఉట్నూర్ అక్టోబర్ 05, సూర్య మేజర్ :**
ఉట్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన కొండేరి రమేష్ కి ఉట్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శాలువతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఉట్నూర్ మండల అధ్యక్షుడు బింగి వెంకటేష్ మాజీ ఎంపిటిసి సిపతి లింగ గౌడ్ నిర్మల్ జిల్ల



# మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**- బెల్లంపల్లికి భగీరథ నీటిని వెంటనే విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలి.**

**- ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్.**

**బెల్లంపల్లి, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్:**

తలాపునే గోదావరి, ప్రాణహిత లు ఉన్నా! స్నానానికి పక్కన పెడితే తాగే నీళ్లు లేవు అన్నట్టుగా ఉంది బెల్లంపల్లి పరిస్థితి. కార్మికులతో పనులు చేయించుకొని వారి మీద పెత్తనం చేసి అవుట్సోర్సింగ్ కార్మికులే కదా ఏం చేస్తారు అని ప్రభుత్వం భావించినట్టు ఉంది. కార్మికులు సమ్మె చేస్తే కానీ అర్థం కాదేమో ప్రభుత్వానికి, దాదాపు ఆరు ఏడు నెలలుగా మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో వారు సమ్మె చేస్తుండగా బెల్లంపల్లి నియోజకవర్గంతో పాటు అడా ప్రాజెక్టు నుండి వచ్చేటువంటి నీటిని పూర్తిగా వారు నిలిపివేశారు. మిషన్ భగీరథ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి, వారి పెండింగ్ వేతనాలను



వెంటనే చెల్లించి, వెంటనే వారు విధుల్లోకి హాజరయ్యేలా చర్యలు తీసుకొని నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని కార్మిక సంఘాల జేఏసీ ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నాం అని కార్మిక సంఘాల ఐక్యవేదిక టి. మణిరాం సింగ్ అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

**- కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్**

**బోథ్: అక్టోబర్ 5. సూర్య మేజర్ న్యూస్ :**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలువు ఖాయమని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం బోథ్ మండలంలోని కౌట-బి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసీ జనిగే శ్రీధర్, మాజీ ఉపసర్పంచ్ చిలకాడి రవీందర్, జనిగే పొచ్చన్నలు నేరడిగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోచేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆడే వసంతరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటిరాజశేఖర్ రెడ్డి, ఇట్టిడి రాజురెడ్డి, రవీందర్ రెడ్డి,పురుషోత్తం



రెడ్డి, రామచందర్ రెడ్డి,నాగభూషణ్ రెడ్డి,సున్నపు శ్రీనివాస్,పాలెపు పోశెట్టి,మెరుగుజగదీశ్వర్ రెడ్డి, లెనిన్ రెడ్డి ,శేఖర్ రెడ్డి,మౌలానా, రాహేల్,ఆసిఫ్,పులిలక్ష్మణ్, యువ నాయకులు ఎండి సద్దాం తదితరులుఉన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు

**బోథ్: అక్టోబర్ 5. సూర్య మేజర్ న్యూస్ :**

బోథ్ మండల కేంద్రంలోని దుర్గా కమిటీ హాల్ లో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విజయ దశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సురేష్ జోషి, నిమ్మల ప్రతాప్ రెడ్డి, బలవత్రి గణేష్ లతో పాటు ప్రాంత సహ సేవా ప్రముఖ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బలవత్రి గణేష్ మాట్లాడుతూ భారతదేశం పరాయి పాలనలో ఎదుర్కొన్నటు కష్టాలను, ఆర్ఎస్ఎస్ స్థాపించడానికి గల కారణాలను, ఉద్దేశాలను, పంచ పరివర్తన గూర్చి తెలియచేశారు. సమాజాన్ని సంఘటితం చేస్తూ దేశాన్ని ఉన్నత స్థానంలో ఉంచడానికి ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని,దేశంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చిన ఆర్ఎస్ఎస్ ముందుండి తన సహాయక చర్యలు నిర్వహిస్తుందని అన్నారు. పంచ పరివర్తన సూత్రాలను పాటించాలని, స్వదేశీ స్వావలంబన దిశగా మనందరం అడుగులు వేయాలని,అందరూ సంఘటితగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ కోస్మెట్ శుద్ధోధన్,సహ కార్యవాహ



ఎర్రోళ్ల సతీష్,స్వయం సేవకులు,గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,పిల్లలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెస్రం సుమన్

**-మనోహర్ దంపతులకు సన్మానం**

**ఉట్నూర్ అక్టోబర్ 5. సూర్య మేజర్ :**

మండలంలోని పెర్కగూడ సమీపంలో ఉన్న జె సి యన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం పదవి విరమణ ఆత్మీయ సన్మాన మహెూత్సవం సందర్బంగా మెస్రం సుమన్ -మనోహర్ దంపతులకు శ్రీ సేవా ఫౌండేషన్ చైర్మన్ జాదవ్ వసంత్ రావు, డైరెక్టర్ రాథోడ్ గణేష్, ప్రధాన కార్యదర్శి బానోత్ రవీందర్ లు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పనిచేయండిలి

**- మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్**

**బోథ్: అక్టోబర్ 5. సూర్య మేజర్ న్యూస్:**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బోథ్ మండల మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం సోనాల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన నాయకులకు, కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో లేకున్నా



ప్రతి గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో రోడ్లు, ఐమాక్స్ లైట్లు , నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించుకున్నామన్నారు. గ్రామ గ్రామాన బీఆర్ఎస్ జెండా ఎగరాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశానుసారం ఈ సమావేశం నిర్వహించుకున్నామని తెలిపారు. బీఆర్ఎస్ కేసిఆర్ ప్రభుత్వంలో చేసినటువంటి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాలు ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మెలగాలని పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే వారిని పార్టీ నుండి తొలగిస్తామన్నారు. ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి స్థానాల్లో నిలువబోయే నాయకులు సమన్వయతో పని చేసుకుని ఎవరికి పార్టీ బీఫామ్ ఇచ్చిన కలిసికట్టుగా పని చేసి బిఆర్ఎస్ పార్టీ గెలిచే విధంగా కష్టపడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజల్లో వివరించి ఓటును అడగాలన్నారు. బీఆర్ఎస్ హయంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ భీంరావు పాటిల్, మాజీ ఎంపీటీసీలు రాథోడ్ రాయల్, లంక లలిత, నాయకులు రామ్ కిషన్, సకారం, అభిలాష్, సుధీర్ రెడ్డి, చిన్నయ్య, బాదం.శ్రీనివాస్,హరీష్, తుల శ్రీకాంత్, ముర్నాల్ గౌడ్, సాయి ప్రసాద్, యల. శ్రీనివాస్, సుదర్శన్, బాబులాల్, ప్రదీప్, కృష్ణ, వినోద్, ఈశ్వర్, రామ్ చందర్, ప్రశాంత్, నానాజీ, సవైరామ్, బిబి సింగ్, సంగ్రామ్, ప్రదీప్, సంతోష్, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిరికొండ మహాలక్ష్మి ఆలయం లో భక్తుల కిటకిట

**సిరికొండ అక్టోబర్ 5 సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలో మహాలక్ష్మి ఆలయం లో భక్తుల సందడి ఆదివారం కోసు పటేల్ గూడ గ్రామస్తులు కొత్త దసరా పండుగ సందర్బంగా సిరికొండ మహాలక్ష్మి ఆలయం లో కొత్తగా జెండా





ఎగురవేసి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుమరం రావుజి, దేవరి కుమరం జంగుబాపు, మహాజన్ కోరెంగ వాగు, కార్భరి కుమరం కోసేరావ్, కుమరం యాదవ్ రావ్, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల బరిలో ఎంఐఎం

**ఖానాపూర్ రూరల్, సూర్య మేజర్ న్యూస్**

జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో ఎంఏఎం పార్టీ ఖానాపూర్, కడెం, పెంబి



మండలాల్లో పోటీ చేస్తున్నట్లు ఎం ఏ ఎం ఖానాపూర్ మండల అధ్యక్షులు అఖిల్, ప్రధాన కార్యదర్శి అప్సర్ లు ఒక ప్రకటనలో తెలిపినారు.

## ఏలేటి నవనిత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్

**నేరడిగొండ, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన ఎలేటి నవనిత్ రెడ్డి తండ్రి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆదివారం రోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.



నారాయణరెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆడే గజేందర్ వెంట బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, మందుల రమేష్, ఎలేటి రాజశేఖర్ రెడ్డి, నాయుడు రవి, బొజ్జ సాయన్న, మాజీ సర్పంచ్ కేశవ్, ఆత్రం నగేష్, ఆత్మ డైరెక్టర్ స్వామి, మెరుగు భోజన్న, భారే నాగేందర్, మురళి గౌడ్,పాల శంకర్, ఎండి సద్దాం, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, పోశయ్య, హిరాసింగ్, సోలంకి ప్రశాంత్, తీగల విలాస్, మౌలానా, రాజు, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**నిర్మల్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ ఖండ బౌద్ధిక్ ప్రముఖ్ పందిరి కిష్టన్న పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ యస్ యస్ కొరిటికల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ దగ్గర విజయదశమి ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఆర్ఎస్ఎ ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో,



విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అదృశం కేసు నమోదు



**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్**

పెద్దపల్లికి చెందిన ఎల్పుల కుమారస్వామి అను వ్యక్తి ఇచ్చిన దరఖాస్తు ప్రకారం, రామకృష్ణాపూర్ లోని అబ్రహం నగర్ లో నివాసం ఉండే తన తండ్రి అయిన ఎల్పుల ఎల్లయ్య (70) ఈనెల 2 వ తేదీన రోజున ఉదయం మేకలు మేపడానికి ఇంట్లో నుండి భయటకు వెళ్లిన వ్యక్తి సాయంత్రం మేకలు ఇంటికి రాగా తన తండ్రి మాత్రం ఇంటికి తిరిగి రాలేదని, ఎంత వెతికిన ఆచూకీ దొరకలేదని ఈ నెల 3 వ తేదీన దరఖాస్తు ఇవ్వగా అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జి రాజశేఖర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా కాకా జయంతి ఉత్సవాలు

**శ్రీరాంపూర్, సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ ఏరియా, నస్పూర్ పట్టణంలో కాకా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాక అబిమాని, వివేక్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా బిసీ సేల్ సెక్రటరీ బరపటి మారుతి







ఆధ్వర్యంలో కాకా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు. శ్రీరాంపూర్ ఏరియా ఓసీపీ ప్రాంగణంలో వివిధ యూనియన్ నాయకులు, కార్మికులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీరాంపూర్ లోని సాయి అందుల దృష్టి పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు. అనంతరం సీసీసీ కార్నర్ వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అ సందర్భంగా పలువురు కాకా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమలలో మంచిర్యాల జిల్లా యుత్ కాంగ్రెస్ సెక్రటరీ తోకల సురేష్ యాదవ్, ఇండ్ల కిరణ్, కుక్క తిరుపతి, లక్ష్మణ్, ప్రవీణ్, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ గ్రామాల ప్రజలు

**నేరడిగొండ, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం బూతు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో బజార్ హత్నూర్ మండలంలోని రాంపూర్, జల్లు గూడ, సోనే రావ్ గూడా, గ్రామస్తులు దాదాపు 50 మంది బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి





పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారు మాజీ సర్పంచులు తుడుసం గోవిందరావు, మాజీ సర్పంచ్ సుభాష్ దుర్వే, తుడుసం అనుత్ పటేల్, రంజిత్ పటేల్, పెందుర్ లింగు, టీ గోద్ర, సిడం సోనేరావు, పెందూరు ముకుందరావు, పెందుర్ విట్టల్, మడావి శేష రావు, చాకటి హనుమంతు, మడవి నాగరావ్, టి రాహుల్, కుమ్ర కేశవ్, కోడప సుదర్శన్, పెందూర్ శేఖర్,మడావి మంతు,ఎం రాములు,వీరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ బజార్ హత్నూర్ మండల జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలను కైవసం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ రమేష్ నాయక్, పెందుర్ దేవరావు పటేల్, పాక్సు డైరెక్టర్ గవ్వల రాజు, పాల్వే సంతోష్, పెందూర్ శంకర్, మడావి మంతు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డం వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్**

గడ్డం వెంకటస్వామి 96 వ జయంతి సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో రామకృష్ణాపూర్ పట్టణం లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం పిసిసి సభ్యులు పిన్నింటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి






జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, అదే విధంగా స్థానిక రామాలయం చౌరస్తా వద్ద మహంకాళి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివేక్ యువసేన ఆధ్వర్యంలో డప్పు కళాకారులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకులు సుమారు 50 మందికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశం కోసం, పేదల కోసం, కార్మికుల కోసం జీవితాంతం పోరాడిన ఆయన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయాలు.ఈ సందర్భంగా ఆ మహానేతకు మన ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.



## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్**

పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గతంలో తమతో పాటు సభ్యులుగా ఉండి మృతి చెందిన సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారి పిల్లల చదువుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. పట్టణంలోని ఇండియన్ గ్యాస్ గోదాం పక్కన గల ఫోటో భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గతంలో వివిధ అనారోగ్య కారణాలతో మృతిచెందిన సభ్యుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కుటుంబ భరోసా మిగులు నిధుల నుండి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున, నలుగురి పిల్లలకు మొత్తంగా ఇరవై వేల రూపాయల చెక్ లను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి మాట్లాడుతూ తమ సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఆర్థిక సాయం అందించడంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ముందుంటుందని తెలిపారు. ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు అనారోగ్యంతో బాధపడే వారికి, మృతి చెందిన సభ్యుల కుటుంబాల సంక్షేమానికి ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆదెపు అశోక్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, మాజీ ఉపాధ్యక్షులు కామెర గణేష్, కార్యదర్శి. బాణావత్ కృష్ణ, ప్రచార కార్యదర్శి రామస్వామి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.




## తేజాపూర్ లో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని తేజాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పలుకుటుంబాలను పరామర్శించారు. ఎలేటి నవనీత్ రెడ్డి తండ్రి నారాయణరెడ్డి ఇటీవల మరణించారు, అలాగే రెడ్ల గిరుమ్ భాయ్ స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి కుటుంబాలను పరామర్శించారు. మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన అల్లూరి శ్రీనివాసరెడ్డి ని పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు, ఎమ్మెల్యే వెంట నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.